విశాలాంధ్ర కృష్ణా జిల్లా

ఓటర్ల నమోదుపై దృష్టిపెట్టాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఓట్లనమోదుపై దృష్టిపెట్టి, వచ్చే ఏడాది జనవరి 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని ఫోటో ఓటరు జాబితాల సంక్షిప్త సవరణ-2024 రోల్ అబ్జర్వర్ బి. శ్రీధర్ అన్నారు. ఫోటో ఓటరు జాబితాల సంక్షిప్త సవరణ-2024 కార్యక్రమానికి సంబంధించి కృష్ణాజిల్లా రోల్ అబ్జర్వర్ బి.శ్రీధర్ మంగళవారం కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి రాజాబాబు, జిల్లాలోని వివిధ నియోజకవర్గాల ఈఆర్వోలు, ఏ ఈ ఆర్ ఓ లు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, కృష్ణాజిల్లాలో ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో 3 రెవెన్యూ డివిజన్లు, 25 మండలాలు, 7 అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక పార్లమెంటరీ నియోజకవర్గం ఉన్నాయన్నారు. జిల్లా జనాభా 20,39,773 కాగా ఓటర్ల జాబితాల సవరణ షెడ్యూల్ ప్రకారం గత నెల 27 నాటికి ముసాయిదా జాబితాలు ప్రకటించారని, దీని ప్రకారం జిల్లాలో పురుష ఓటర్లు 7,12,199, మహిళా ఓటర్లు 7,61,513, థర్డ్ జెండర్ ఓటర్లు 90 కాగా మొత్తం 14, 82,803 ఓటర్లు ఉన్నారని తెలిపారు. జనాభా: ఓటర్ల నిష్పత్తి (ఈ పీ రేషియో) 727, జెండర్ రేషియో 1056, జిల్లాలో 1763 పోలింగ్ కేంద్రాలు గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. రోల్ అబ్జర్వర్ బి. శ్రీధర్ మాట్లాడుతూ ఎన్నికల సంవత్సరం కాబట్టి ఫోటో ఓటర్ల జాబితాల సంక్షిప్త సవరణపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిజమైన ఓటర్లను నమోదు చేయాలని, ఓటర్ల జాబితాలు స్వచ్ఛీకరణ చేయడం, 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడం ఎంతో ముఖ్యమన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితాలపై సూచనలు, అభ్యంతరాలు తెలియజేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సిలార్ దాదా (వైయస్సార్సీపి) మాట్లాడుతూ ఓటర్ల జాబితాలలో ఒకే డోర్ నెంబర్ తో చాలా ఓట్లు ఉండడం, జీరో డోర్ నెంబర్ తో ఉన్న ఓట్లు సరి చేయించాలన్నారు. మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ (టిడిపి) మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో మరణించినవారి ఓట్లు, వలస వెళ్లినవారి ఓట్లు, డబ్లింగ్ ఓట్లు తొలగించాలన్నారు. కొడాలి శర్మ (సిపిఎం) మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమాల ద్వారా ఓటర్లను చైతన్యవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పెద్దిరోజా, ఆర్డీవోలు- ఈఆర్వోలు ఎం వాణి (బందరు), పద్మావతి (గుడివాడ), రాజు (ఉయ్యూరు), ఈఆర్వోలు చంద్రలీల, పార్వతి, షాహిద్ బాబు, రాజ్యలక్ష్మి, ఏ ఈ ఆర్ వో లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు షేక్ సిలార్ దాదా (వైయస్సార్సీపి) మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ, దిలీప్ కుమార్ (టిడిపి), కొడాలి శర్మ (సిపిఎం), కే చంద్రశేఖర్ (ఐ ఎన్ సి), ఎస్ బాలాజీ (బి.ఎస్.పి) తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో అవకతవకలు లేకుండా చూడాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి జాబితాలో అవకతవకలను సూక్ష్మంగా పరిశీలించాలని మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు అధికారులకు విన్నవించారు. మంగళవారం స్థానిక కృష్ణా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎన్నికల పర్యవేక్షణ అధికారి, కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓటర్ల జాబితా రివ్యూలో మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో ఓటర్ల జాబితా లో ఉన్నటువంటి అవకతవకలను వారికీ వివరిస్తూ వాటియొక్క పూర్తి వివరాలతో వారికీ కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు , మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు ఆధ్వర్యంలో పామర్రు నియోజకవర్గ వర్ల కుమార్ రాజా ,పెడన నియోజవర్గం ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్‌లు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, ఇలియాస్ పాషా, లంకె నారాయణ ప్రసాద్, బత్తిన దాస్,పిప్పళ్ళ కాంతారావు, అక్కుమాహంతి రాజా, దిలీప్, దేవరపల్లి అనిత, తదితరులు పాల్గొన్నారు.

బహుజనుల జీవితాల్లో వెలుగులు నింపిన జ్యోతిరావుపూలే

విశాలాంధ్ర-మచిలీపట్నం : చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని, విద్య ప్రాముఖ్యతను చాటిచెప్పి బహుజనులకు విద్యనం దించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే అని కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పేర్కొ న్నారు. మంగళవారం కృష్ణాజిల్లా కలెక్టర్ ఛాంబర్ ఎదుట సాంఘిక సంక్షేమ శాఖ, వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబా పూలే 133 వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి,వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే అని కొనియాడారు. బాలికలకు, స్త్రీలకు విద్యను అందించిన సంఘసంస్కర్త జ్యోతిరావ్ పూలే అని, మన దేశానికి మొదటి మహిళా ఉపాధ్యాయురాలిని పూలే అందించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి అంబేద్కర్, జ్యోతిబాపూలే వంటి మహనీయుల స్ఫూర్తితో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు, వెనుక బడిన తరగతుల సంక్షేమ,సాధికార ఇంచార్జ్ అధికారి షేక్ షాహిద్ బాబు, బీసీ కార్పొరేషన్ ఏఈఓ కె. రాజేంద్ర బాబు, బీసీ వెల్ఫేర్ ఇంచార్జ్ అసిస్టెంట్ డైరెక్టర్ పి. కొండలరావు, పలువురు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, బీసీ కార్పొరేషన్, బీసీ వెల్ఫేర్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి

విశాలాంధ్ర-మచిలీపట్నం : మహనీయులు అందరిని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలని అందులో ముఖ్యులు జ్యోతిరావు పూలే అని మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ రావు అన్నారు. మంగళవారం స్థానిక వలంతపాలెంలో ఉన్నటువంటి జ్యోతిరావు పూలే విగ్రహానికి 133వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునీ గుర్తు చేసుకోవడం, అందరం ఆయన ఆదర్శంగా తీసుకోవాలని ఆయన విన్నవించారు. ఈ కార్యక్రమంలో పెడన ఇంచార్జి కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, గోపు సత్యనారాయణ, యశ్వంత్ వర్మ,పట్టణ అధ్యక్షులు ఇలియాస్ పాషా, 8 వ డివిజన్ ఇంచార్జి ముంతా సురేంద్ర కుమార్, అక్కుమాహంతి రాజా, లంకే శేషగిరిరావు, పిప్పల్ల కాంతారావు వెంకట మురళి దాస్, శివకోటి రాజేంద్ర ప్రసాద్, బాలాజీ సింగ్, సురేష్, సీతరామయ్య, నీరజ, మధు, ఏడుకొండలు,హనుమంతు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతి రావు పూలే వర్ధంతి

విశాలాంధ్ర-చల్లపల్లి : మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలతో సీఎం జగన్ పరిపాలన సాగిస్తున్నారని వైసీపీ చల్లపల్లి మండల అధ్యక్షులు శీరం వెంకట సత్యనారాయణ (నానీ) అన్నారు. మంగళవారం చల్లపల్లిలో పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పూలే ఆలోచనలతో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జగన్ పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. ఉర్దూ అకాడమీ డైరెక్టర్ నజరానా, ఎంపీటీసీలు మోపిదేవి ద్వారకానాథ్, నూకల వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ పాగోలు ఫణి, జేసీఎస్ మండల అధ్యక్షులు యడ్ల జగదీష్, వెనిగళ్ల జగదీష్, ఏఎంసీ డైరెక్టర్లు మోతుకూరి ఏడుకొండలు, అబ్దుల్ అర్షద్, నాయకులు మద్దాల వీరాస్వామి, సికిందర్, పఠాన్ కరీముల్లా ఖాన్, మోదుమూడి కుటుంబరావు, అల్లంశెట్టి చలం, జుజ్జువరపు భాగ్యారావు పాల్గొన్నారు.

మూర్తయ్య మృతి పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర-అవనిగడ్డ : బచ్చు మూర్తయ్య మృతి పార్టీకి తీరని లోటు అని ఎం.ఎల్.ఎ సింహాద్రి రమేష్ బాబు అన్నారు. మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన బచ్చు మూర్తయ్య సోమవారం మృతి చెందగా విషయం తెలిసిన సింహాద్రి హుటాహుటిన గ్రామానికి వెళ్ళి మూర్తయ్య మృత దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ వాకా రమేష్, కొత్తపేట పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు బడే వెంకటేశ్వరరావు , అచ్చుతరామయ్య గ్రామస్థులు పాల్గొన్నారు.

30న దళిత శంఖారావం విజయవంతం చేయండి

విశాలాంధ్ర-అవనిగడ్డ : రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులు, హత్యాచారాలు, హత్యలు, దామణకాండలకు దళిత వ్యతిరేక నిర్ణయాలకు నిరసనగా ఈ నెల 30 వ తేది గురువారం ఉదయం 10 గంటలకు విజయవాడలో జరిగే దళిత శంఖారావానికి నియోజకవర్గంలోని ప్రతి యొక్క దళితుడు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా ఎస్.సి సెల్ నాయకులు ఎం ఆదినారాయణ రావులు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, గతంలో ప్రభుత్వాలు దళితుల అభివృద్ధికై అనేక పథకాలు ప్రవేశపెడితే, దళిత వ్యతిరేక వైసిపి ప్రభుత్వం రద్దు చేసి జగన్‌మోహన్‌రెడ్డి పైసాచిక ఆనందం పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దిరిశం బాల కోటయ్య, మేడికొండ విజయ్, మేగావత్తు గోపి, గుంటూరు వినయ్, కొట్టి విజయ్, తండు గంగాధర్, విశ్వనాధుని మురళి, మండలి రాంమోహన్‌రావు, తుమాటి ప్రసాద్ పాల్గొన్నారు.

భూషణగుళ్లలో పల్లెకి పోదాం

విశాలాంధ్ర-పెదపారుపూడి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "పల్లెకు పోదాం" అనే కార్యక్రమంలో భాగంగా మండలంలోని భూషణగుళ్ళ గ్రామ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్కు జగన్ ఎందుకు కావాలంటే గత నాలుగున్నర సంవత్సరములలో సచివాలయ పరిధిలో భూషణగుళ్ళ, గురువిందగుంట, మహేశ్వరపురం, మూడు గ్రామాల వివిధ రకాల అభివృద్ధికి గాను 20 కోట్ల, 25 లక్షల, 68 వేల,0 73 రూపాయలు ప్రత్యక్ష, పరోక్షంగా వివిధ పథకాల ద్వారా అభివృద్ధి చేసినట్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ గోగం సురేష్ మంగళవారం సభాముఖంగా వివరించారు. అనంతరం వివరములతో కూడిన డిజిటల్ బోర్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సేవా విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ల సోమేశ్వరరావు, ఎంపీడీవో టి సీతామహాలక్ష్మి, ఈవోపీఆర్డి వంగా శ్రీనివాస్ (వంశీ), వైసిపి ఎస్ సి విభాగం మండల కన్వీనర్ దొండపాటి రాంబాబు, గృహసారథి నర్రా కృష్ణారావు, సర్పంచ్ జువ్వనపూడి రాజు, మాజీ సర్పంచ్ కలుగూరి వెంకటేశ్వర్లు, విఆర్ఓ భగవంతురావు, పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ ఆర్థిక అక్షరాస్యతపై సొసైటీల్లో కళాజాత

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని కూచిపూడి, చినముత్తేవి, మొవ్వ పాలెం వ్యవసాయ సహాయ సహకార పరపతి సంఘాల వద్ద, వేములవాడలో రైతుల అవగాహన కోసం డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంపై మంగళవారం కీర్తన కల్చరల్ సొసైటీ(విజయవాడ) కళాకారులు సురేష్, రవిలు "కళాజాతా" కార్యక్రమాన్ని నిర్వహించి హాజరైన ప్రజలకు అర్థమయ్యే రీతిలో కళారూపాల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆ ఇద్దరుకళాకారులు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని రైతులకు సహకార కేంద్ర బ్యాంకు ద్వారా అందిస్తున్న వివిధ రకాల రెండు సౌకర్యాలును వివరించారు. రైతులతోపాటు గ్రామస్తులు సైతంపొదుపు ఖాతా తెరిచి కేడీసీసీ బ్యాంకు, సొసైటీలద్వారా లబ్ధి పొందాలని సూచించారు. కో-ఆపరేటివ్ బ్యాంకులో పొదుపు ఖాతాలు ఉండటం మూలంగా ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, కిసాన్ క్రెడిట్ కార్డులతోపాటునగదురహిత లావా దేవీలు, ఏటీఎం రూపే మరియు డెబిట్ కార్డ్ వాడటం వల్ల కలిగే లాభాలు తదితర అంశాలపై కళాజాత బృందం తమ పాటల ద్వారా, నాటికల ద్వారా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొవ్వ బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ,సీఈఓ లు వి యుగంధర్ (చినముత్తేవి), దోనేరాజేష్ (కూచిపూడి) లు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపడమే లక్ష్యం : కాగిత

విశాలాంధ్ర-బంటుమిల్లి :- వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపడమే ప్రజల ప్రధాన లక్ష్యంగా ప్రజలు సిద్ధంగా ఉన్నారని పెడన నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. బంటుమిల్లి మండలం ముంజులూరు, ఆముదాలపల్లి గ్రామపంచాయతీలలో టిడిపి జాతీయ నాయకులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మహాశక్తి భవిష్యత్తు గ్యారెంటీ మేనిఫెస్టోను కాగిత కృష్ణ ప్రసాద్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సాద్రబోయిన ఏడుకొండలు , మండల పార్టీ అధ్యక్షులు కూనపురెడ్డి వీరబాబు ,యూనిట్ ఇన్చార్జులు, క్లస్టర్ ,బూతు కన్వీనర్లు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఇన్చార్జి కాగిత కృష్ణ ప్రసాద్ ఇంటింటికి వెళ్లి భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను పూర్తి చేసి వారి యొక్క వివరాలను సేకరించి వారికి హామీ ఇవ్వడం జరిగింది. జనసేన తెలుగుదేశం ప్రభుత్వాన్ని గెలిపించి 2024లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేయాలని ప్రజలు, అన్ని వర్గాల వారు కోరుకుంటున్నారని కాగిత అన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంఛార్జి బడుగు వెంకటేశ్వరావు, టీడీపీ నాయకులు చిలుకూరి వెంకటేశ్వరావు,దాసరి ప్రసాద్,రవిచందు,గొట్టిపాటి వాసు, నరేష్,రాజులపాటి మధు,గొట్టిపాటి శ్రీను, రంగారావు, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

సెల్ ఫోను వివాదం
యువకుడి హత్య

విశాలాంధ్ర-గుడివాడ : ఇద్దరి మిత్రుల మధ్య సెల్ ఫోన్ విషయమే జరిగిన స్వల్ప వివాదంలో యువకుడు హత్యకు గురైన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం ధనియాలపేటకు చెందిన రెడ్డి శ్రీను, తన మిత్రుడైన తలగడదీవి సతీష్‌కు సెల్ ఫోన్ తాకట్టు పెట్టాడు. డబ్బు చెల్లిస్తా తన సెల్ ఫోన్ తిరిగి ఇవ్వాల్సిందిగా మిత్రుడిని రెడ్డిశ్రీను అనేకసార్లు అడిగినా, సతీష్ స్పందించకపోవడంతో ఇద్దరి మధ్య వివాదం నెలకొంది. ధనియాల పేట కాలనీలో రోడ్డుపై ఎదురుపడ్డా సతీష్‌ను, తను ఫోన్ ఇస్తావా లేదా అంటూ రెడ్డి శ్రీను నిలదీశాడు. ఇద్దరి మధ్య మాట మాట పెరగడంతో కోపోద్రిక్తుడైన రెడ్డి శ్రీను, సతీష్‌పై చేయించుకోవడంతో కుప్పకూలిపోయాడు. ఘటనా స్థలంలో ఉన్న కొందరు యువకులు హుటాహుటిన సతీష్‌ను గుడి వాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌కు తరలించగా వైద్య పరీక్షలు చేసిన డాక్టర్లు అతను మరణించినట్లు ధ్రువీకరించారు. ఫోన్ ఇవ్వడం లేదనే కోపంతోనే సతీష్‌ను కొట్టానని, రెడ్డి శ్రీను ఒప్పుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధాశ్రమానికి టీవీ బహుకరణ

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక శాంతి వృద్ధుల ఆశ్రమంలో లైన్స్‌క్లబ్ గౌరవఅధ్యక్షుడు బొగ్గవరపు తిరుపతయ్య తృతీయ కుమారుడు బొగ్గవరపు విజయ్‌కుమార్ 17వ వర్ధంతిని పురస్కరించుకొని బొగ్గవరపు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 30వేల విలువగల స్మార్టు టీవీని, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు గాదే మోహనబాబు, కంతేటి హరిబాబు, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం సంక్షేమ ఫలాలు వినియోగించుకోండి : ఎంపీడీఓ

విశాలాంధ్ర-ఘంటశాల: రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగపర్చుకోవాలనీ స్థానిక యం.పి.డి.ఓ. టి. అనూహ్య పేర్కొన్నారు. మంగళవారం మండల పరిదిలోని చిట్టూర్పు గ్రామంలో సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో భారత సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న యం.పి.డి.ఓ. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ భారత సంకల్పయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పి.యం. కిసాన్, ఆయుష్మాన్ బారత్, ఉజ్వల యోజన, పి.ఎం. గరీబ్ కళ్యాణ్, పి.ఎం. అవాస్ యోజన తదితర సంక్షేమ పథకాలు కేంద్రప్రభుత్వం అందిస్తునందనీ యం.పి.డి.ఓ. అనూహ్య పేర్కొన్నారు. ముందుగా యం.పి.డి.ఓ. అనూహ్యకు పంచాయితీ కార్యదర్శి నెమలికంటి శ్రీలక్ష్మీకృష్ణవేణి పుష్పగుచ్ఛం అందించి సమావేశానికి అహ్వానించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి కె.జె. శ్రీనివాస్ చెందు, ఈ.ఓ.పిఆర్డీ గుత్తికొండ కిషోర్, కృషివిజ్ఞానకేంద్రం శాస్త్రవేత్త వెంకటలక్ష్మీ, ఏ.ఓ. మురళీకృష్ణ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

రూ.88 లక్షలతో అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే వంశీ

విశాలాంధ్ర-గన్నవరం : గ్రామాల అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం పాలనసాగిసస్తున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే డా వల్లభనేని వంశీ మోహన్ అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తగూడెంలో రూ. 88 లక్షలతో వివిధ సీసీ రోడ్లు శంకుస్థాపన, కొన్ని రోడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వంశీమోహన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం అభివృద్ధి చెందాలని సియం జగన్ మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. గ్రామాలలో సచివాలయాల వ్యవస్థ పెట్టి గ్రామ ప్రజలకు ఏది కావాలనా గ్రామ సచివాలయంలో నే పనులు జరుగుతున్నాయని అన్నారు. రాష్టంలో నరత్నాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు పేదరికం నిర్మూలా దిశగా పరిపాలన అందిస్తున్న దేశంలోనే ఏకైక సియం జగన్ మోహన్ రెడ్డి అన్నారు. అనంతరం7లక్షలతో తల్లిదండ్రలపెరుతో నిర్మించిన ఆర్ ఓ ప్లాంటును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వల్లాభనేని వంశీమోహన్,యంపీపీ అనగాని రవి, జడ్పిటిసి ఎల్జిబెత్ రాణి వైసిపి ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య,యండి గౌసాని,యంపిటిసలు చిలకపాటి దుర్గ,నందిపాటి పద్మావతి, ,సర్పంచి తుంపాటి రాంబాబు,అంగదాల సాంబశివరావు,ఈ ఓ బాబ్జి నందిపాటి. పద్మావతి సర్పంచులు అన్నే లక్ష్మణరావు, బోయపాటి పూర్ణచంద్రావు నల్లబాబు దోక్కు వెంకన్న బాబు,అరెపల్లి వెంకటేశ్వరవు, పడమట సురేష్, నీలం బాలు గ్రామ పెద్దలు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం : బొడ్డు

విశాలాంధ్ర-పెడన : వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం అని రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు అన్నారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం 14వ వార్డు చొడిదిక్కులు ఏరియాలో జరిగింది. ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీలకు అమలు చేసిన 30 సంక్షేమ పథకాలను రద్దు చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సామాజిక న్యాయం పేరిట బస్సు యాత్ర చేసి అర్హత వైసీపీకి లేదని అన్నారు.అభివృద్ధి లక్ష్యంగా, పేదవారిని ఉన్నత జీవన లక్ష్యంగా జనసేన తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలో పథకాలను ఇంటింటా తిరిగి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అనుముల పూర్ణచంద్రరావు, కొరుమిల్లి వెంకటస్వామి, వేములవాడ జనార్దన్,నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లిలో బాబు షూరిటీ : భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో " బాబు షూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ" కార్యక్రమం నిర్వహించారు. చల్లపల్లి ఎస్ టి కాలనీ 65 వ బూతులో జరిగిన కార్యక్రంలో క్లస్టర్ ఇంచార్జ్ మోర్ల శివ, బూత్ ఇంచార్జ్ కుంబా శ్రీకృష్ణ, గ్రామ సర్పంచ్ పైడిపాముల కృష్ణ కుమారి , ఎంపీటీసీ పైడి పాముల స్వప్న , టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి మోర్ల. ప్రసాద్, జనసేన నాయకులు సోమిశెట్టి ఫణి కుమారి, సోమిశెట్టి రాఘవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా'కు శిక్షణ

విశాలాంధ్ర-కూచిపూడి : "ఆడుదాం ఆంధ్రా" ద్వారా గ్రామస్థాయి నుంచి ప్రతిభగల క్రీడాకారులను గుర్తించేందుకు డిసెంబర్ 15 నుంచి నిర్వహించే పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించి మండలానికి గుర్తింపు తీసుకురావాలని మొవ్వ ఎండిఓ జి సుధాప్రవీణ్, ఎంఈఓ ఎం శివశంకర్ లు పిలుపునిచ్చారు. మొవ్వ మండలంలో కూచిపూడి క్లస్టర్ పరిధిలోని కూచిపూడి, పెదపూడి, అయ్యంకి, పెడసనగల్లు,భట్ల పెనుమర్రు, సచివాలయాల లోని సచివాలయాల సిబ్బందికి, కార్యదర్శులకు మంగళవారం ఉదయం శ్రీ సిద్దేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్లో వివిధ రకాల క్రీడలపై అవగాహనతో పాటు మౌళికశిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అధికారులు ఇద్దరుమాట్లాడుతూ ఎంపిక చేసిన క్రీడల్లో ఆసక్తిగల క్రీడాకారులు అందర్నీ నమోదు చేసుకుని వారిలో గల క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసి భవిష్యత్తులో ఉన్నతులుగా ఎదగటానికి సహకారం అందించాలని దీనికోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన డెమో క్లాసుల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జిగా పసుమర్రు హై స్కూల్ పీడీ ఏ. జవహర్ బాబు వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని సచివాలయ గ్రేడ్ వన్ కార్యదర్శులు ఇస్లావత్ భవాని (కూచిపూడి), దేగల ఝాన్సీ లక్ష్మి (భట్లపెనుమర్రు)లు పాల్గొన్నారు అనంతరం మధ్యాహ్నం నుంచిమొవ్వ శ్రీ మండల కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు సబ్బినేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన తరగతులలో మొవ్వ-1, మొవ్వ-2, పెదముత్తేవి, చినముత్తేవి, వేములమడ సచివాలయాల సిబ్బంది శిక్షణ ఇచ్చారు.

సంక్షేమ రథసారథి సీఎం జగన్

విశాలాంధ్ర-మోపిదేవి : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ రథసారథి అని సర్పంచ్ తుమ్మా సోములమ్మ అన్నారు. మోపిదేవి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ సచివాలయం వద్ద మంగళవారం పల్లెకి పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత సంక్షేమ, అభివృద్ధి పథకాలతో కూడిన బోర్డులను సర్పంచ్ సోములమ్మ ఆవిష్కరించారు. ముఖ్యమంత్రిగా జగన్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి రూ.17 కోట్లు పైగా వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల కోసం గ్రామ సచివాలయ పరిధిలో మంజూరైనట్లు పంచాయితీ కార్యదర్శి ఉప్పాల వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వహణ అధికారి దుర్గా సాగర్, ఉప సర్పంచ్ కొక్కిలిగడ్డ వరుణ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గరికిపాటి వెంకటేశ్వరరావు, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ కోసూరు శివనాగ మల్లేశ్వరరావు, మాజీ సర్పంచ్ అబ్బూరి నాంచారయ్య, గ్రామ ప్రముఖులు తుమ్మా రవి సచివాలయ ఉద్యోగులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాయవరంలో అడ్డగోలు మైనింగ్ !

విశాలాంధ్ర-కృష్ణా బ్యూరో : గూడూరు మండలం రాయవరం దళిత కాలనీ నుండి భారీగా మట్టి మాఫియా మైనింగ్ జరుపుతోంది. ఈవిషయమై రాయవరం గ్రామ ప్రజలు మండల రెవిన్యూ అధికారికి రాతపూర్వక ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. మట్టి మాఫియా నోట్ల కట్టలతో అధికారుల కళ్ళకు గంతలు కట్టారని అందువలనే ఏ ఒక్క అధికారి తమ గోడు పట్టించుకువడం లేదని అన్నారు. పర్యావరణ అనుమతులు లేకుండా గ్రామానికి ఆనుకుని 13 అడుగుల లోతువరకు గోయ్యిపెట్టి మట్టిని తరలించుకు పోతున్నా పట్టించుకోని రెవిన్యూ యంత్రాంగంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదవశాత్తు మనుషులు కానీ పశువులు కాని ఈ చెరువులో పడితే ప్రాణాలతో బయటపడే అవకాశం లేని విధంగా మట్టిని తవ్వివేశారు. రాయవరం లోని దళిత కాలనీ లోపలి నుండి గ్రామం వెలుపలికి ట్రాక్టర్ లతో మట్టిని తరలించి అక్కడినుండి టిప్పర్లతో ఎగుమతి చేస్తున్నా అధికారుల కళ్ళకు కనిపించడం లేదు. ఇందులో కొసమెరుపు ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేయాల్సిన వాలంటీర్లు తమ వాట్స్ ఆప్ స్టేటస్ లలో మట్టి ట్రక్కు రూ.1,300కే మీ ఇంటివద్దకు చేర్చబడును అని ప్రచారం చేయడం మరీ విడ్డూరం. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాల్సిన వలంటీర్లు మైనింగ్ మాఫియాకు కొమ్ముకాయడం పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మైనింగ్ విషయమై సంబందిత అధికారులకు సమాచారం ఇవ్వగా ఇందులో పెద్ద పెద్ద వాళ్ళు ఉన్నారు మేము ఏమీ చేయలేము అని చేతులెత్తేస్తున్న పరిస్థితి. ఇప్పటికైనా ఈ అక్రమ మైనింగ్ పై కృష్ణాజిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని మైనింగ్ ను అరికట్టాలని, అలాగే 13 అడుగుల లోతు మట్టిని తిరిగి పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ను ఆశ్రయిస్తామని తెలియజేశారు.

జెండర్ మాస ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలో జెండర్ బెస్ట్ వైలెన్స్ మాసొత్సవాలు ఎంపీపీ గోగం సురేష్ ప్రారంభించినట్లు ఏపీఎం వసంతరావు ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు. మహిళలపై జరుగుతున్న హింస, బాల్య వివాహాలు, మహిళల ఆరోగ్యం, లింగ వివక్ష, తదితర అంశాలపై వివరించారు. అనంతరం గ్రామ పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. మండల మహిళ సమైక్య ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ, మానవహారం, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీ సీతా మహాలక్ష్మి , మండల విద్యాశాఖ అధికారి బి శ్రీనివాస్, సచివాలయాల మండల కన్వీనర్ జాజుల చిన్నారి, పోలీసులు, సీసీలు, వివోఏ లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పొదుపు ఖాతా తెరవాలి

విశాలాంధ్ర-పెడన: ప్రతి ఒక్కరూ కూడా పొదుపు ఖాతా తెరవాలని పొదుపు ఖాతా కలిగి ఉండడం వలన అనేక లాభాలు పొందవచ్చని పెడన కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ సాయిబాబు అన్నారు. ఈ మేరకు మంగళవారం బుద్దాల పాలెం, కమలాపురం, చేవేంద్ర గ్రామాలలో కృష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంక్ వారి ఆధ్వర్యంలో నాబార్డ్ వారి సౌజన్యంతో డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ బ్యాంక్ అందిస్తున్న వివిధ రకాల రుణ సౌకర్యాలను తెలిపారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన కిసాన్ క్రెడిట్ కార్డ్ మరియు నగదు రహిత లావాదేవీలు ఏటీఎం రూపే మరియు డెబిట్ కార్డ్ వాడడం వలన కలిగే లాభాలు తదితర అంశాలపై కళాజాత బృందంతో ప్రచార కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో బుద్దాలపాలెం సొసైటీ ప్రెసిడెంట్ కె. ఉమా మహేశ్వర రావు, సెక్రటరీ ఎస్ వి మోహనరావు, సొసైటీల ప్రెసిడెంట్లు, సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఐక్య ఉద్యమాలు

-ముగిసిన మహాధర్నా

విశాలాంధ్ర-విజయవాడ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఐక్య ఉద్యమాలు సిద్ధం కావాలని వక్తలు పిలుపునిచ్చారు. ఏపీ కార్మిక సంఘాల ఐక్యవేదిక, ఏపీ రైతు సంఘాల సమన్వయ సమితి సంయుక్తంగా రెండు రోజుల పాటు మహాధర్నా చేపట్టారు. స్థానిక జింఖాన మైదానంలో మంగళవారం మహాధర్నా ముగిసింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా రైతు, కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెట్రోల్ ధరలు పెరగటానికి కేంద్రం విధించిన జీఎస్‌టీతో రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేస్తున్న పన్నులు కూడా కారణం అన్నారు. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో జగన్ ప్రభుత్వాలు రకరకాల పన్నులతో ప్రజలపై భారాలు వేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి కుటుంపడిందన్నారు. కరువుతో ప్రజలు అల్లాడుతుంటే వైసీపీ ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. పనులు లేక వలసలు పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామి పథకాలన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పశువులకు మేత కరువైయిందన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. ప్రజల అవసరాలు తీర్చలేని ప్రభుత్వాలు ఎందుకు అని నిలదీశారు. మోదీ, జగన్‌ను ఇంటికి పంపేందుకు ఐక్య పోరాటాలకు సిద్ధమన్నారు. మహాధర్నా సందర్భంగా రెండు రోజుల పాటు ఉభయ ప్రజానాట్య మండలి, ఉభయ అరుణోదయ సాంస్కృతిక సంస్థల కళాకారులు వారి ప్రదర్శనలతో ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. మహిళా సమాఖ్య నాయకులు మహాధర్నాలో పాల్గొన్న వారికి భోజన ఏర్పాట్లలలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

టీడీపీ-జనసేన ప్రభుత్వం రావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు

దేవినేని ఉమామహేశ్వరరావు

విశాలాంధ్ర -రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలం తాడిగూడెంలో మండల టీడీపీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఏ కుటుంబానికి ఎంత లబ్ది కలుగుతుందో చంద్రబాబు హామీ పత్రాన్ని ముందే ఇవ్వడం జరుగుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాల వారిని మోసం చేసిందని ఆయన విమర్శించారు. కోనసీమలో కొబ్బరి రైతు కూడా రోడ్డు ఎక్కే దుస్థితి వచ్చిందన్నారు. రెడ్డిగూడెం మండల టీడీపీ రథ సారధి కలకొండ వీర వెంకట సత్యనారాయణ(విజయబాబు) అయ్యప్పస్వామి ఇరుముడి కార్యక్రమం కొత్తనాగులూరులోని రామాలయంలో అయ్యప్పస్వామి ఇరుముడి కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. రాష్ట్ర మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మైలవరం నియోజవకర్గ టీడీపీ మాజీ కన్వీనర్ కోమటి సుధాకరరావు, మండల టీడీపీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, టీడీపీ నాయకులు జంపాల సీతారామయ్య, ఉయ్యూరు నరసింహారావు, ధనేకుల బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ఎ.కొండూరు : మండలంలోని చైతన్య నగర్ తండాలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను కాలసాని నాగలక్ష్మి చెన్నారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం జీవితం త్యాగం చేసిన మహనీయుడని కొని యాడారు. అట్టడుగు వర్గాల కోసం, మహిళా స్థితిగతులను మెరుగుపరిచేందుకు ఎనలేని కృషి చేశారన్నారు. సాంఘిక అసమానతలకు వ్యతిరేకంగా ఉద్యమించిన మొట్టమొదటి సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. చైతన్య నగర్ తండాలో ఇటీవల బాణావతు పృధ్వీరాజ్, నాగమణి దంపతులు అనారోగ్యంతో మృతి చెందగా వారి చిన్నారి లిఖిత ఒంటరి అయిపోయింది. ఆ పాప అనాధ కాకూడదని విషయం తెలుసుకున్న ఎంపీపీ నాగలక్ష్మి చెన్నారావు రూ 5వేల ఆర్థిక సహాయం అందజేసి మానత్వాన్ని చాటుకున్నారు. చిన్నారి లిఖిత అనాధ కాదని, భవిష్యత్తులో ఆమెకు ఏ కష్టం వచ్చినా, ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తనకు తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంభంపాడు మాజీ సర్పంచ్, మండల గృహ సారధుల కన్వీనర్ దాసరి సతీష్, దండుగల శివ,తదితరులు పాల్గొన్నారు.

బహుజనుల జీవితాల్లో వెలుగు నింపిన జ్యోతిరావుపూలే

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : బహుజనలకు విద్యనందించి వారి జీవితాల్లో వెలుగు నింపిన మహానీయుడు జ్యోతిబా పూలే అని పెనుగంచిప్రోలు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వేల్పుల.పద్మకుమారి పేర్కొన్నారు. పూలే వర్ధంతిని పురస్కరించుకుని గ్రామ పంచాయితీ కార్యాలయం లో మంగళ వారం జ్యోతిబాపూలే చిత్ర పటానికి పూలమాల లు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్. వేల్పుల. పద్మ కుమారి. మాట్లాడుతూ అణగారిన వర్గాల ప్రజలకు విద్యాబోధన చేసిన మహనీయుడు జ్యోతిబాపూలే అశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి. శ్యాం బాబు.మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

3న ఘంటసాల చిత్ర గీతాల పోటీలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ 28 : కౌతా పూర్ణానందం కళావేదికపై డిసెంబర్ 3వ తేదీ శ్రీధర్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా ఘంటసాల చిత్ర గీతాల పోటీలు నిర్వహిస్తున్న శ్రీధర్ ఈవెంట్స్ అధ్యక్షులు జి. మంగరాజు తెలిపారు. గాన గంధర్వుడు ఘంటసాల వేంకటేశ్వరరావు 101 వ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ పోటీలలో కేవలం ఘంటసాల పాడిన పాటలు మాత్రమే పాడవలెనని తెలిపారు. 6 నుంచి 12 సంవత్సరముల వయసులోపు వారికి మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 వరకు, 12 సంవత్సరములు ఆ పైబడిన వయస్సు వారికి 3 నుంచి 5 గంటల వరకు పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు. పిల్లలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా 5, 4, 300 చొప్పున అలానే పెద్దలకు 2000, 1500, 1000 రూపాయల చొప్పున నగదు బహుమతులు అందించబడునని తెలిపారు. 5 ప్రోత్సాహక బహుమతులు 500 రూపాయల చొప్పున ఇవ్వబడునని తెలిపారు. డిసెంబర్ 2వ తేదీ శనివారం సాయంత్రం లోపు వారి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరములకు 83319 27473, 94923 77473 మొబైల్ నెంబర్లకు తెలుసుకోవాలని తెలిపారు.

మహిళా సంఘ నేత మణి మృతి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: సీపీఐ సీనియర్ సభ్యురాలు, మహిళాసంఘం నాయకురాలు గోలి మణి(70) మంగళవారం తెల్లవారుజామున ఆమె స్వగృహంలో మరణించారు. తొలినాళ్ల నుంచి పార్టీ సభ్యురాలిగా, మహిళా సంఘంలో కీలకభూమిక పోషించిన మణి మరణ సమాచారం తెలుసుకున్న పలువురు నాయకులు, ప్రముఖులు ఆమె మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. గతంలో ఆమె విజయవాడ, గుంటూరు జిల్లాల్లో హోంగార్డుగా పనిచేసి, తరువాత ఆమె స్వగ్రామం విస్సన్నపేటకు చేరుకున్నారు. ఇక్కడ వెలుగు లింగవివక్ష పోరాటసమితి సంఘంలో పనిచేస్తూ పలు సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ప్రస్తుతం మహిళాసంఘంలో పనిచేస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఇటీవల విస్సన్నపేటలో పర్యటించిన సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పర్యటనలో సైతం చురుగ్గా పాల్గొన్నారు. విస్సన్నపేట ఎంపిపి పి.మెర్సీవనజాక్షి, తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్‌మీరా, మహిళాసంఘం జిల్లా వర్కింగ్ అధ్యక్షురాలు మేకల కుమారి మణి మృతదేహాన్ని సందర్శించి, ఎర్రజండా కప్పి నివాళులర్పించారు.

విశాఖను వినాశపట్నంగా మార్చబోతున్నారు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాజధాని తరలింపు అంశం సుప్రీంకోర్టులో ఉండగా రాజధాని వైజాగ్‌కు తరలిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం కోర్టు ధిక్కరణ అవుతుందని అంతే కాకుండా ప్రశాంత విశాఖపట్నంను వినాశపట్నంగా మార్చబోతున్నారని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు పాలేటి మహేష్ అరోపించారు. మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ పాలన తుగ్లక్ పాలనను తలపిస్తోంది అనాడు మహ్మద్ బిన్ తుగ్లక్ నియంతృత్వంగా రాజధానిని తరలించడంతో ఆకలిచావులతో ప్రజలు అల్లాడారన్నారు. ఇపుడు జగన్ పాలనలో సైతం ప్రజలు అన్ని వర్గాలవారు అష్టకష్టాలు పడుతున్నారు. అధోగతిలో రాష్ట్ర ఆర్థికపరిస్థితి ఉందన్నారు. రాజధాని లేని రాష్ట్రాన్ని పరిపాలించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. ఈ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. పరిపాలనా రాజధాని విశాఖకు తరలించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం తుగ్లక్ చర్యే అవుతుందన్నారు. ఇప్పటికే కొంతమంది ఉన్నతాధికారులు అక్కడకు వచ్చేది లేదని స్పష్టం చేసిన సంగతి మరువరాదన్నారు. తాడేపల్లి నుండి ముఖ్యమంత్రి జగన్ ఈ నాలుగున్నరేళ్లలో ఎన్ని సార్లు సచివాలయంకు వెళ్ళాడో సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు. జగన్ నిర్ణయంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ప్రతిపక్ష నేతగా అమరావతి రాజధానికి అసెంబ్లీ సాక్షిగా మద్దతు తెలుపలేదా అని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వానికి ఓటు అనే ఆయుధంతో ప్రజలు బుద్ధి చెప్పే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. అభివృద్ధి గురించి మాట్లాడితే, వైసీపీ వాళ్ళు సంక్షేమ పథకాల గురించి మాట్లాడుతారన్నారు. వైసీపీ ప్రభుత్వానికి అభివృద్ధిపై అవగాహన లేదు కేవలం జ్రలను మభ్యపెట్టడం దోచుకొవటమే ధ్యేయంగా ఉందన్నారు.

పెన్షనర్లకు ఈ నెల నుండి డీఆర్ పంపిణీ

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ సమావేశం సంఘ అధ్యక్షుడు సానెరామోహనరావు అధ్యక్షతన మంగళవారం జరిగినది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెన్షనర్సు అందరికీ 1-7-2023 నుండి మంజూరైన డి ఆర్ లో భాగంగా నవంబర్ నెల డి ఆర్ 3.64 పర్సెంట్ ను ఈనెల పెన్షన్ తో కలిపి చెల్లిస్తున్నారని,ఇన్ కం టాక్స్ కూడా ఈనెల నుండి వాయిదాలు కటింగ్ చేస్తున్నారని అన్నారు. మాక్సివిజన్ కంటి హాస్పిటల్ విజయవాడ వారు 45 మంది, మరియు దుహిత దంత హాస్పిటల్ విజయవాడ వారు 36 మంది పేషెంట్లు కు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఆపరేషన్ అవసరమైన వారికి విజయవాడ లో చేస్తామన్నారు. తదుపరి కంచికచర్ల సబ్ ట్రెజరీ అధికారి శ్రీ యమ్ క్రిష్ణా రావు చేతుల మీదుగా 70 మంది వృద్ధులకు రగ్గులు పంచిపెట్టడం జరిగిందని అధ్యక్షుడు సానెరామోహనరావు తెలియ జేశారు. ఈసమావేశానికి కార్యదర్శి ముండ్లపాటి పోతరాజు, ట్రెజరర్ చలసాని నాగేశ్వర రావు,పెద్దినీడి కోటేశ్వరరావు, సి హెచ్ స్వర్ణలత బి వి సర్వేశ్వర రావు, బి క్రిష్ణమూర్తి, షేక్ జానిమియా, బొజ్జా మల్లిఖార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర-ఎ.కొండూరు : రాష్ట్ర సమగ్రాభివృద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యపడుతుందని జడ్పిటిసి భూక్యా గనియా,ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి చెన్నారావు పేర్కొన్నారు. మండలంలోని కోడూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి, పల్లెకు పోదాం కార్యక్రమాన్ని సర్పంచ్ తేళ్లూరు సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ చర్చి వద్ద ఏర్పాటు చేసిన సభలో జడ్పిటిసి గనియా, ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి చెన్నారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అవినీతికి తావు లేకుండా అమలుపరుస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రజానీకానికి ముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా ఎంతో చేయూత ఇచ్చారన్నారు. పార్టీలకతీతంగా సచివాలయాల ద్వారా వాలంటరీ వ్యవస్థ ద్వారా అర్హులైన లబ్ధిదారులు అందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు వివరించారు. జగనన్న ప్రభుత్వంలో పల్లెల్లో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం గత నాలుగున్నర సంవత్సరాలుగా అర్హులైన లబ్ధిదారులందరికీ రాజకీయ పార్టీలకు అతీతంగా ఎటువంటి విభేదాలు లేకుండా ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని ప్రతి పల్లెలో ప్రతి గడపకు అర్హులైన లబ్ధిదారులకు వాలంటీర్ల ద్వారా అందిస్తున్నట్టు తెలియజేశారు. ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్న తెలిపారు. రాష్ట్రంలో పేదల అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధిగా సీఎం జగన్ భావించి అనేక సంక్షేమ పథకాలు దిగ్విజయంగా అమలు చేస్తున్నట్టు తెలిపారు. పేదలకు బడుగు బలహీన వర్గాల వారికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు విద్య దూరం కాకూడదని అమ్మ ఒడి విద్యాదేవన వసతి దీవన ఫీజు రియంబర్స్మెంట్ వంటి పథకాలు అందిస్తూ తెలిపారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా నాడు నేడు ద్వారా వేల కోట్ల రూపాయలతో పాఠశాలలను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకొని రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసీపీ అధ్యక్షుడు ఖరీదు శివయ్య, మండల గృహ సారధుల అధ్యక్షుడు దాసరి సతీష్, ఎంపీటీసీ వెంపాటి కృష్ణవేణి, శేషగిరిరావు,ముదిగండ్ల వెంకటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు మహిళా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

పూలే, సావిత్రీబాయిలకు నివాళులు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతిని పురస్కరించుకుని పూలే దంపతులకు పలువురు దళితసంఘాల నేతలు మంగళవారం విస్సన్నపేటలో ఘనంగా నివాళులర్పించారు. స్థానిక రెడ్డిగూడెం రోడ్డులోని పూలే, సావిత్రీబాయి పూలే విగ్రహాలకు ఈ సందర్భంగా పూలమాలలు వేసి, దేశంలో నిమ్నవర్గాల విద్యావ్యాప్తికి వారు చేసిన కృషిని కొనియాడారు. దళితసంఘాల కమిటీ కార్యదర్శి కొండా రాజకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలు దళితసంఘాల నేతలు పల్లిపాం లక్ష్మయ్య, గొర్రె లాజరస్, మేకల జ్ఞానరత్నం, సూరిరాజు, ధనరాజు, జయరాజు, పులపాక బాబు, ఆదుమిల్లి మల్లయ్య, భాస్కరరావు, బి.రామారావు, వెంకటస్వామి, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన

విశాలాంధ్ర-వీరులపాడు: జుజ్జూరు, వీరులపాడు గ్రామాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నందు డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆధ్వర్యంలో “కళాజాత బృందం” చే గ్రామస్తులను చైతన్య పరుస్తూ వినూత్న కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ బృందం గ్రామీణ మరియు పట్టణ ప్రజలకు సహకార కేంద్ర బ్యాంక్ అందిస్తున్న వివిధ రకాల రుణ సౌకర్యాలు మరియు ప్రతి ఒక్కరు పొదుపు ఖాతా కలిగి ఉండడం వలన కలిగే అనేక లాభాలను గూర్చి, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, కిసాన్ క్రెడిట్ కార్డు మరియు నగదు రహిత లావాదేవీలు,రూపే ఏటీఎం మరియు డెబిట్ కార్డ్ వాడకం వల్ల కలిగే లాభాలు తదితర అంశాలపై తమ కచేరీచే గ్రామస్థాయిలో చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం కేడీసీసీ బ్రాంచ్ మేనేజర్, జుజ్జూరు గ్రామ పి ఎ సి ఎస్ అధ్యక్షులు పూల రాంబాబు, సెక్రటరీ ఎన్ వెంకట్రావు, వీరులపాడు పిఎసిఎస్ అధ్యక్షులు బొగ్గుల ఓబుల్ రెడ్డి, సెక్రటరీ సర్దార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీసినదే ఉక్కు సత్యాగ్రహం సినిమా

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు చెందకుండా ఉండడానికి తీసినదే ఉక్కు సత్యాగ్రహం సినిమా అని దర్శక నిర్మాత, కథానాయకుడు సత్యారెడ్డి తెలిపారు.ప్రజా యుద్ధనౌక, విప్లవ కవి గద్దర్ నటించిన ఆఖరి చిత్రం ఉక్కు సత్యాగ్రహం ప్రచార బస్సు యాత్ర మంగళవారం విజయవాడకు విచ్చేసింది.ఈ సందర్భంగా గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గద్దర్ ఆశయాలకు సాధనంగా ,ఉక్కు సంకల్పంతో నిర్మించదలచిన ఆఖరి చిత్రం ఉక్కు సత్యాగ్రహం అన్నారు. ఈ సినిమాకు నేషనల్ అవార్డ్ రావాలని కోరుకుంటున్నాము అన్నారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర-విజయవాడ : సూర్యారావుపేట సెక్షన్, చుట్టుగుంట సబ్ స్టేషన్ 11 కేవీ సీతారామపురం ఫీడర్ పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మత్తులు, నిర్వహణ నిమిత్తం బుధవారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీసీపీడీసీఎల్ విజయవాడ టౌన్ కార్యనిర్వాహక ఇంజనీర్ బీవీ సుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యుత్ సరఫరా నిలుపు ప్రదేశాలు :-

విశాలాంధ్ర ప్రెస్, విశాలాంధ్ర ప్రెస్ రోడ్, బోయపాటి వారి వీధి, శ్రీనివాసరావు వీధి, నేతాజీ వీధి, బారిస్టర్ వారి వీధి, బంకపల్లి వారి వీధి, పాపయ్య వీధి, కడియాల వారి వీధి, బెల్లపు శోభనాద్రి వీధి, చలసాని వెంకట కృష్ణయ్య వీధి, కోవెలమూడి వారి వీధి, ఎంజే నాయుడు హాస్పిటల్ ఏరియా, దాసరి వారి వీధి తదితర ప్రాంతములలో విద్యుత్ సరఫరా ఆపబడును. ఆ ప్రాంతాల్లోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

బ్రిడ్జి పునఃనిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పట్టణము నండి మఠం శివాలయమునకు వెళ్ళు దారిలో ఉన్న బ్రిడ్జ్ వెడల్పు చాలా చిన్నదిగా ఉండుట మరియు శిధిలావస్థలో ఉండుట వలన పాదచారులు, వాహనదారులు చాలా భయభ్రాంతులతో తీవ్ర ఇబ్బంది పడుచున్న విషయం గమనించి అక్కడ వెడల్పు పెంచుచూ బ్రిడ్జ్ పునఃనిర్మాణమునకు శంఖు స్థాపన చేసినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. ఈ బ్రిడ్జ్ వలన శివాలయమునకు వెళ్ళు భక్తులకు, పాలేరు నందు చాకలి పనులకు, గొర్రెల కాపరి పనులకు వెళ్ళు వారికి, శ్మశాన వాటికలో దహనసంస్కార క్రియలు జరుపుకొనుకు వెళ్ళు వారికి ఏ విధమైన ఇబ్బంది లేకుండా ఉంటుందని అన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర రావు,కౌన్సిలర్లు సాదుపాటి రాజు, గొట్టె నాగరాజు,వైఎస్సార్సీపీ నాయకులు దువ్వల రామకృష్ణ,కావేటి కృష్ణ,మంగళగిరి ముత్యం బాబు,సచివాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : రెడ్డిగూడెం పీఏసీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం సొసైటి ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. పీఏసీఎస్ అధ్యక్షులు బత్తుల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో 260 మంది కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 18 మందిని గుర్తించి వారికి ఉచితంగా ఏలూరు ఆశ్రమ ఆసుపత్రిలో కంటి అపరేషన్ల నిర్వహించినట్లు కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ దేవీ శిరీష తెలిపారు. కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకున్న 218 మందికి ఉచితంగా కళ్ళజోళ్లను ఇవ్వనున్నట్లు బత్తుల శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ ఉయ్యూరు భరత్‌కుమార్‌రెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ బలగాని తిరుపతిరావు, రెడ్డిగూడెం పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వరరెడ్డి, వైసీపీ నాయకులు రామినేని బుజ్జి, గోగులమూడి రవీంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్టు, మైలవరం ఏఎంసీ డైరెక్టర్ సత్యనారాయణ,పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

పూలే ఆశయాలు ఆదర్శప్రాయం

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో కమల సెంటర్ వద్ద గల జ్యోతిరావు పూలే విగ్రహానికి స్థానిక తెదేపా నేతలతో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకుని నేటి యువత ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, పట్టణ తెలుగుదేశం పార్టీ సెక్రటరీ మైనేని రాధాకృష్ణ వార్డు కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, పేరం సైదేశ్వర రావు, మాజీ వార్డ్ కౌన్సిలర్ మారేపల్లి శౌరి నాయకులు ఓర్సు వీరన్న,జగన్నాథం,శివ, మొగిలి శ్రీనివాసరావు, వేట వెంకయ్య,రాము, రహీం, మద్ధం రామారావు తదితరులు పాల్గొన్నారు.

4 నుండి 7 వరకు రైల్వే క్లెయిమ్ ట్రిబ్యునల్ లోక్ అదాలత్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : సత్వర న్యాయం అందించడానికి దాని అధికార పరిధిలో అవాంఛనీయ సంఘటనలు ప్రమాదాల కారణంగా పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించేందుకు, రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్, అమరావతి బెంచ్, గుంటూరు లోక్ అదాలత్ ఫేజ్-3 డిసెంబర్ 04 నుండి 07 వరకు నిర్వహిస్తున్నారు.లోక్ అదాలత్ నిర్వహించడం యొక్క లక్ష్యం రైలు ప్రమాదాల బాధితులకు, రవాణాలో వస్తువులు పోగొట్టుకున్న,పాడైపోయిన వారికి త్వరితగతిన పరిహారం చెల్లించడం ద్వారా రైలు వినియోగదారులకు ఉపశమనం కలిగించడం.కేవలం 4 రోజుల వ్యవధిలో 113 కేసులను పరిష్కరించనుంది.లోక్ అదాలత్ న్యాయమూర్తి సభ్యురాలు సత్యభామ మాట్లాడుతూ చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా విచారించడానికి ఒక అవకాశంగా పేర్కొన్నారు.

NOTICE

IN THE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA

I.P.NO: 96 / 2022

BETWEEN:-
Thikkisetti Ravi Kumar, S/o. Venkateswara Rao, R/o. Madhura Nagar, 9th Lane, Near Railway Station, Vijayawada - 520011.
- Petitioner (Debtor)
AND
1). **Goda Raj Kumar,** S/o. Siva Kumar, R/o. Door No: 2-22-13/6, Post Office Road, One Center, Gollapudi, Vijayawada - 521225.
2). **Madiraju Chandra Sekhar (MSC Sekhar),** Father's name not known to the petitioner, R/o. Door No: 43-106-1-58G, Venkateswara Temple Backside, Nandamuri Nagar, Singh Nagar, Vijayawada - 520015.
3). **Madiraju Tulasi,** W/o. Chandra Sekhar (MSC Sekhar), R/o. Door No: 43-106-1-58G, Venkateswara Temple Backside, Nandamuri Nagar, Singh Nagar, Vijayawada - 520015.
- RESPONDENTS 3, 4 & 5 (Creditors)
The above said Respondent No's: 3, 4 and 5 are hereby directed to appear before the Hon'ble court on **20-12-2023 at 10.30 A.M** personally or through advocate and to file counters if any against the above petition, if not the Respondent No's: **3, 4 and 5** will be decided exparte.
Hearing Date: 20-12-2023

Shaik Abdul Rasheed, B.Com, LL.M., Advocate,
Door No: 30-9-12, Namburi Vari Street, Durga Agraharam, Eluru Road, Vijayawada - 520 002.
Cell No - 9440496347

నేటి నుంచి 4వ యూటిటి నేషనల్ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్

- దేశవ్యాప్తంగా 1,788 ఎంట్రీలు
- ఏపీటీటీఏ అధ్యక్షుడు ప్రకాశరావు, ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (టిటిఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ (ఏపిటిటిఏ), చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియంలో 4వ అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ (యూటిటి) నేషనల్ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహించడానికి సర్వం సిద్ధం చేసింది. విజయవాడలో నవంబర్ 29 నుంచి డిసెంబర్ 5 వరకు జరిగే ఈ టోర్నీలో దేశవ్యాప్తంగా పురుషులు, మహిళలు కాకుండా అండర్-11, 13, 15, 17, 19 ఏళ్ల బాలబాలికల నుంచి 1,788 మంది క్రీడాకారులు పాల్గొననున్నారన్నారు. ఈ సందర్భంగా మంగళవారం విజయవాడలోని సీహెచ్ఆర్ఎంసీ ఇండోర్ స్టేడియంలో ఏపీటీటీఏ అధ్యక్షుడు కేవీఎస్ ప్రకాశరావు, ప్రధాన కార్యదర్శి పీ విశ్వనాథ్, పోటీల నిర్వాహకులు ఎస్ గణేశన్ మీడియాతో మాట్లాడి టోర్నీ వివరాలను తెలిపారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో మానవ్ ఠక్కర్‌తో పాటు టీటీ దిగ్గజాలు ఎ శరత్ కమల్, జి సత్యన్ పాల్గొంటారని వారు తెలిపారు. మునుపటి రెండు ఈవెంట్‌లతో పోలిస్తే, 4వ యూటిటి నేషనల్ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌కు ఎంట్రీలు స్వల్పంగా తగ్గవచ్చని వారు తెలిపారు. ఇంకా, ఈ ర్యాంకింగ్ టోర్నమెంట్ కోసం, ఫ్లోరింగ్, టేబుల్స్ మరియు బాల్స్‌తో సహా స్టాగ్ పరికరాలు ఏడు రోజుల పాటు ఉపయోగించబడతాయని వారు తెలిపారు. ఈ టోర్నీకి మంగేష్ మోప్కర్ రిఫరీగా వ్యవహరిస్తారని, కృష్ణ కుమార్ మరియు రమణ కుమార్ అతని డిప్యూటీలుగా ఉంటారని వారు తెలిపారు. క్వార్టర్-ఫైనల్ మరియు సెమీ-ఫైనల్ ఓడిపోయిన వారితో పాటు విజేతలు మరియు రన్నర్లకు రూ. 8,91,400 ప్రైజ్ మనీ ఇవ్వబడుతుందని వారు తెలిపారు. కాగా, జాతీయ ర్యాంకింగ్ టీటీ ఛాంపియన్‌షిప్‌ను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ ఢిల్లీరావు ప్రారంభిస్తారని వారు తెలిపారు. అలాగే, ఆదాయపు పన్ను ప్రిన్సిపల్ కమిషనర్ (సెంట్రల్) మిథ్లేష్ కుమార్ ఝా, టిటిఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి కమలేష్ మెహతా తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేయనున్నట్లు వారు వివరించారు.

సమగ్ర నియామకాలను బలపరుస్తోన్న అమెజాన్ ఇండియా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : విభిన్నమైన, సమిష్టి వర్క్‌ఫోర్స్‌ను రూపొందించేందుకు తన నిరంతర ప్రయత్నంలో అరోరాను ప్రారంభిస్తున్నట్లు అమెజాన్ ఇండియా ప్రకటించినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇది అభ్యాస వైకల్యాలు ఉన్న వ్యక్తులలలో ప్రత్యేక ప్రతిభను పెంచేందుకు, వారికి అర్ధవంతమైన, స్థిరమైన ఉపాధిని అందించేలా దీన్ని రూపొందించారన్నారు. ముంబయిలోని కంపెనీ డెలివరీ స్టేషన్‌లోని యువకుల బ్యాచ్‌లోని ప్రతిభను ఉపయోగించుకోవడంలో ఆటిస్టిక్, మేధో వైకల్యం సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి వృత్తిపరమైన శిక్షణనిచ్చే, ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లలోని లాభాపేక్షలేని సంస్థ సోల్‌లోని ఏఆర్‌సితో కలిసి అమెజాన్ ఇండియా పనిచేసిన విజయవంతమైన ప్రారంభిక కార్యక్రమాన్ని ఈ ప్రకటన అనుసరించిందని తెలిపారు. అమెజాన్ ఇండియా ఈ ఏడాది ఈ తరహా వైకల్యం ఉన్న చాలా మందిని తన వర్కు ఫోర్సులోకి చేర్చుకోవాలని లక్ష్యాన్ని నిర్దేశించుకుందని వివరించారు.

రాయల్ ఎన్‌ఫీల్డ్ కొత్త హిమాలయన్

విశాలాంధ్ర విజయవాడ (వన్ టౌన్) : ప్రముఖ మోటార్ సైకిల్ తయారీ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ తన అడ్వెంచర్ మోటార్ సైకిల్ కొత్త హిమాలయన్ను లాంచ్ చేసినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటన తెలిపారు. గోవాలో జరిగిన మోటోవెర్స్ ఈవెంట్లో దీన్ని తీసుకొచ్చిందన్నారు. దీని ధర రూ.2.69 లక్షలు నుంచి ప్రారంభమవుతుందని, ఇది లాంచింగ్ ఆఫర్ మాత్రమేననీ, డిసెంబర్ 31 తర్వాత ధరలు పెంచుతామని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. కొత్త హిమాలయన్ 451 సీసీ లిక్విడ్ కూల్డ్ ఇంజిన్తో వస్తోందని, ఇది 40.02 బీహెచ్పీ పవర్ను, 40ఎన్ఎం టార్కు ఉత్పత్తి చేస్తుందన్నారు. ఇప్పటికే బుకింగ్స్ ప్రారంభమయ్యాయన్నారు.

రెండో త్రైమాసికంలో క్లెయిమ్ సెటిల్‌మెంట్లలో అగ్రస్థానంలో ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్

విశాలాంధ్ర విజయవాడ (వన్ టౌన్): ఈ ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో, ప్రైవేట్ రంగ జీవిత బీమా సంస్థలలో క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిష్పత్తిలో ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ అగ్రస్థానంలో ఉందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటన తెలిపారు. 2024 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో కంపెనీ 97.9 శాతం అత్యుత్తమ క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిష్పత్తిని కలిగి ఉందన్నారు. కస్టమర్‌లు, వారి కుటుంబాలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చడంలో దాని నిబద్ధతను ఇది వెల్లడి చేస్తుందని వివారించారు. ఈ సమాచారం ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో స్థిరత్వాన్ని చూపుతుందన్నారు.

అక్యూట్ ల్యుకేమియాతో బాధపడుతున్న 2 ఏళ్ల పాపను రక్షించిన అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్

విశాలాంధ్ర - విజయవాడ (వన్ టౌన్) : విజయవాడలోని కానూరులోని అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ అక్యూట్ లింఫోబ్లాస్టిక్ లుకేమియా (ఆల్)తో బాధపడుతున్న 2 సంవత్సరాల బాబును రక్షించారు. మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సాయి కృష్ణ కొల్లూరు మార్గదర్శకత్వంలో, శిశువును వెంటనే ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లో చేర్చారు వెంటనే ప్రభావవంతమైన చికిత్సను ప్రారంభించారు. మూడు నెలల పాటు శిశువు, ఇంటెన్సివ్ కెమోథెరపీలో ఉంది, నిష్ణాతులతో కూడిన ప్రత్యేకమైన వైద్య బృందంచే ఇదినిర్వహించామని వివారించారు.

సోనీ ఇండియా నుంచి ఇన్జోన్ హెచ్5 వైర్‌లెస్ గేమింగ్ హెడ్‌సెట్

విశాలాంధ్ర-విజయవాడ వన్ టౌన్ : సోనీ ఇండియా ఇన్జోన్ హెచ్5 వైర్‌లెస్ హెడ్‌సెట్‌ను విడుదల చేస్తున్నట్టు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇది 28 గంటల నిరంతరాయ గేమ్‌ప్లేను అందిస్తుందన్నారు. పొడిగించిన పీసీ గేమ్‌ప్లే సెషన్‌లలో సౌకర్యాన్ని అందిస్తుందని, ప్రఖ్యాత ఈ స్పోర్ట్స్ టీమ్ ఫెనాటిక్‌తో సన్నిహిత సహకారంతో అభివృద్ధి చేయబడిన ఇన్జోన్ హెచ్5 విజయం కోసం రూపొందించబడిందని వివారించారు. ఖచ్చితమైన ఇంజనీరింగ్ 360 స్పేషియల్ సౌండ్ ద్వారా శక్తివంతమైన, ఇన్జోన్ హెచ్5 వైర్‌లెస్ గేమింగ్ హెడ్‌సెట్ 3డి సౌండ్ పొజిషనింగ్‌తో పోటీ ప్రయోజనాన్ని అందిస్తుందన్నారు.

శీతాకాల వివాహాల కోసం పీజీఐ' ప్లాటినం లవ్ బ్యాండ్లు

విశాలాంధ్ర - విజయవాడ (లబ్బీపేట) : శీతాకాల వివాహాల కోసం పీజీఐ ప్లాటినం లవ్ బ్యాండ్లు పేరుతో ప్రత్యేక వివాహ ఆభరణాల కలెక్షన్ ప్రవేశ పెడుతున్నట్లు సంస్థ ప్రతినిధులకు ప్రకటనలో తెలిపారు. . ఈ అద్భుతమైన ప్లాటినమ్ బ్యాండ్లతో ఒకరికి ఒకరు సపోర్ట్ గా ఉండవచ్చనీ, జ్ఞాపకాలను అరుదైన ప్రేమను ప్లాటినమ్ తో మరింత బలపర్చుకోవచ్చన్నారు. స్టడ్ డెడ్ సెంటర్ తో సహా 95 శాతం స్వచ్ఛమైన ప్లాటినంతో రూపొందించబడిందన్నారు. విలువైన ఆభరణాలలో అత్యున్నత ప్రమాణాలలో ఇది ఒకటన్నారు. ఈ ప్లాటినం లవ్ బ్యాండ్లు మీ ప్రేమను ఎంకరేజ్ చేయడంలో ముందుంటుందనీ, పీజీఐ ఇండియా ద్వారా ప్లాటినం డేస్ ఆఫ్ లవ్ భారతదేశంలోని ప్రముఖ జ్యువెలరీ రిటైల్ స్టోర్లలో అందుబాటులో ఉన్నాయన్నారు. అద్భుతంగా రూపొందించిన ప్లాటినం లవ్ బ్యాండ్ల క్యూరేటెడ్ ఎంపికను అందిస్తుందని వివారించారు.

ఘనంగా జ్యోతిరావ్‌పూలే వర్ధంతి

విశాలాంధ్ర అవనిగడ్డ : దివిసీమలో మహాత్మ జ్యోతిరావ్ పులే కు ఘన నివాళ్ళు అర్పించారు. మహాత్మ జ్యోతిరావ్ పులే వర్ధంతి సందర్భంగా బహుజన విముక్తి ప్రధాత మహాత్మ జ్యోతిరావ్ పులే 133 వ వర్ధంతిని పురస్కరించుకుని ఎం.ఎల్.ఎ సింహాద్రి రమేష్ బాబు కార్యాలయంలో పులే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడారు. బడుగు బలహీన పీడిత వర్గాలను బహుజనులుగా సంఘటితం చేసిన సామాజిన న్యాయ దర్శనికుడు, సామాజిక విప్లవ మూర్తి, ఆధునిక యుగంలో కుల నిర్మూలన ఉద్యమాలకుభీజం నాటిన సామాజికోద్యమ చైతన్య జ్వాల జ్యోతిరావ్ పులే అన్నారు. ఆయన చివరి రోజులలో చేతిలో చిల్లిగవ్వ కూడా లేకుండా జీవించిన పులే 1890 నవంబర్ 28 న శాశ్వతంగా విశ్రమించారని పులే భారత సామాజిక విప్లవ పితామహుడిగా బహుజన విముక్తి ఉద్యమ వేగుచుక్కగా చరిత్రలో చిరస్మరణీయుడిగా నిలుస్తారన్నారు. టిడిపి పార్టీ కార్యాలయంలో పులే వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల హక్కులకై పోరాడి అండగా నిలిచిన పోరాట యోధుడు విద్య ద్వారానే సమాజ అభివృద్ధి అని నమ్మి ఆ దిశగా కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావ్ పులే అన్నారు. సమాజంలోని వర్ణపరమైన వివక్షను అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోసిన మహాత్ముడు , భారతదేశ ఆధునిక వైతాలికుడు జ్యోతిరావ్ పులే అని ఆయన బాట లో ప్రతి ఒక్కరు నడుచుకుని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పులే కి నివాళ్ళు అర్పించిన వారిలో వైసిపి, టిడిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

విజయలక్ష్మీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ సతీమణి విజయలక్ష్మీ జన్మదిన వేడుకలను తెలుగు మహిళల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం మండలి విజయలక్ష్మీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కృష్ణాజిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి ముందుగా మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌కు తినిపించి, అందరికి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు బండె కనకదుర్గ, మోపిదేవి, చల్లపల్లి మండలాల ఎం.పి.పిలు రావి దుర్గారాణి, కోట విజయ రాధిక, నియోజకవర్గ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మోర్ల జయలక్ష్మీ, ఘంటశాల మాజీ జడ్.పి.టి.సి కోడాలి వరలక్ష్మీ, బొబ్బర్లంక సర్పంచ్ దొప్పలపూడి గంగాభవాని, యుగంధరి, బోలెం నాగమణి లతో పాటు పెద్ద ఎత్తున తెలుగు మహిళలు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విజయలక్ష్మీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని 1 వ వార్డులోని ఏనాదుల కాలనీ నిరుపేదలకు ఆ వార్డుకు చెందిన యలవర్తి ఆది పేదలకు బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు.

సజ్జల రామకృష్ణ విజ్ఞతతో మాట్లాడాలి : రాయపూడి

విశాలాంధ్ర-అవనిగడ్డ : రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి విజ్ఞతతో మాట్లాడాలని జనసేన పార్టీ జిల్లా అధికారి ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సజ్జల రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో ప్రతిపక్షాలపైన, పవన్ కళ్యాణ్‌పైనా చేసిన వ్యాఖ్యలను జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రతిపక్షాల అభ్యర్థుల కోసం సెప్టిక్ ట్యాంక్ లలో చేపలు పట్టే ప్రయత్నం చేస్తూ రాజకీయ వ్యభిచారం చేస్తున్నారని, పవన్ కళ్యాణ్ పక్కరాష్ట్రంలో నివాసం ఉంటారని విజ్ఞత లేని మాటలు మాట్లాడటం బాధాకరం అన్నారు. వైసిపి పార్టీ కూడా గతంలో ప్రతిపక్షంలో ఉందని నేడు అధికారంలోనికి వచ్చిందని, అప్పుడు వైయస్ఆర్ పార్టీ కూడా అభ్యర్థులను సెప్టింక్ ట్యాంక్‌లో చేపల వేట ద్వారా ఎన్నుకున్నారని ప్రజలకు సమాధానం చెప్పాలని, ప్రతిపక్షాలు రాజకీయ వ్యభిచారాలు చేస్తున్నాయని అంటున్నారు కదా..... వైయస్ఆర్ పార్టీ కూడా ప్రతిపక్షంలో నుండి రాజకీయ వ్యభిచారం చేసి అధికారంలోని వచ్చారా అన్న విషయాన్ని సజ్జల ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రతిపక్షంలో ఉండగా జగన్‌మోహన్‌రెడ్డి పక్కరాష్ట్రంలో ఉండి అమరావతిలోనే ఉంటాను అమరావతే రాజధాని అని ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోనికి రాగానే మూడు రాజధానులు పాట పాడుతూ ప్రజలను అయోమయం చేస్తున్నారన్నారు. పవన్ కళ్యాణ్ రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ రాజకీయ పార్టీ ఏర్పాటు చేసి ప్రజల సమస్యల కోసం కృషి చేస్తున్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. అధికారంలోని వచ్చిన తరువాత ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ అన్నారు..., ఆ క్యాలెండర్ ఎక్కడ ? వారం రోజులలోనే సిపిఎస్ రద్దు, మద్యపానం రద్దు అన్నారు.... ఏమైనా చేశారా ? డి ఎస్ సి నోటిఫికేషన్, ఇసుక పాలసీ ఏమైంది ? నేడు ఇసుక సామాన్యులకు దొరకని పరిస్థితిలో ఉందని 45 సంవత్సరాలు నిండిన ఎస్.సి, ఎస్.టి, బిసి మహిళలకు పెంక్షన్ ఏదన్నారు. రాష్ట్రంలో ఏ గ్రామం చూసినా రోడ్లు , మంచినీరు లేవని, పంచాయితీలకు నిధులు లేక ప్రజలకు మౌళిక సదుపాయాలు కూడా కరువైయాయన్నారు. పోలవరం ప్రాజెక్టు ఊసు గానీ, రాష్ట్రానికి రాజధాని ఊసుగానీ లేదని, ఆంధ్రప్రదేశ్ అప్పు 11 లక్షల కోట్లు చేసి పుట్టబోయే బిడ్డకు 3 లక్షల అప్పు బారం పెంచిన వైయస్ఆర్ పార్టీకి కోటిన్నర మంది ప్రజలు అండగా ఉన్నారని చెప్పుకోవడానికి సిగ్గుగా లేదా అన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయాలు ఉన్నత విలువలతో కూడినవిగా ఉండాలి కానీ హేళతో ఉండకూడదని పవన్ కళ్యాణ్ విషయంలో కానీ ప్రతిపక్షాల విషయంలో కానీ విజ్ఞతతో మాట్లాడాలని రాయపూడి సూచించారు.

చంద్ర కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-అవనిగడ్డ : చల్లపల్లికి చెందిన ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ కళ్ళేపల్లి చంద్ర కుటుంబానికి ఆర్థిక సాయం అందిచారు. అవనిగడ్డ ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి పుట్టి శ్రీనివాసరావుకు సోమవారం ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న చంద్ర విషయం సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న లెజెండ్ సోషల్ సర్వీసెస్ సమస్త అధినేత పూతబోయిన అయ్యప్ప 5 వేల రూపాయల నగదును వారి ప్రతినిధి అయిన కోడూరు మండల ప్రజాశక్తి రిపోర్టర్ జొన్నా రవిశంకర్ చేతుల మీదుగా అందచేశారు. అవనిగడ్డ ట్యాక్సీ స్టాండ్ అసోసియేషన్ అధ్యక్షులు కటికల కిషోర్ (అప్పారావు) 2 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పుట్టి శ్రీనివాసరావుకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు కోట యూరిగగారిన్, సింహాద్రి జయరామ్, అలపర్తి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

భోజనం ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర-అవనిగడ్డ : షిరిడి సాయి అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. సోమవారం 9 వ వార్డుకు చెందిన జగ్నేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వారి తల్లిదండ్రులు సాయి దంపతులు 50 మంది వృద్ధులకు వికలాంగులకు, అనాధలకు భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనాధల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి వారి వద్ద నుండి ఆశీసులు తీసుకున్న అనంతరం స్వీట్లుతో కూడిన భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. షిరిడి సాయి అన్నదాన నిర్వాహకులు చిట్టా ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన భోజనం ప్యాకెట్ల పంపిణీ జరిగింది.

మహిళోద్ధరణకు పూలే కృషి

విశాలాంధ్ర-మంగళగిరి: సమాజంలో అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం నగరంలోని ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పూలేకి ఘన నివాళులర్పించారు. జ్యోతిరావ్ పూలే అతని భార్య సావిత్రిబాయి ఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులని, విద్య విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త పూలే అని అన్నారు. నివాళులర్పించిన వారిలో వైసీపీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గంజి చిరంజీవి, వైసీపీ పట్టణ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారుల ప్రయోజనాలే లక్ష్యం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: పాల ఉత్పత్తిదారుల ప్రయోజనాలే లక్ష్యంగా సంగం డైరీ సంస్థ పనిచేస్తుందని సంగం డైరీ డైరెక్టర్ కంచర్ల శివరామయ్య అన్నా రు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. శివరామయ్య మాట్లాడుతూ అలాంటి సంస్థపై వైకాపా ప్రభుత్వం బురద జల్లడం రెండోసారి అని అన్నారు. ఇటీవలే పాల ఉత్పత్తిదారుడైన మూల్పూరు రాము అనే వ్యక్తి సంగం డైరీకి పాలుపోస్తూ బోనస్ ఎక్కువ ఇవ్వాలని డిమాండ్ చేసాడు. సంగం డైరీ నిబంధనల ప్రకారమే బోనస్ ఇస్తామని, అంతేకాని రాముకి నచ్చినట్లు బోనస్‌లు ఇవ్వరని హెచ్చరించారు. సెక్యూరిటీ సిబ్బందితో గొడవపడి చిన్న చిన్న దెబ్బలుంటే పోలీస్ స్టేషన్లో సిబ్బంది మీద మరికొంతమంది మీద హత్యాయత్నం కేసు పెట్టడం దుర్మార్గమని అన్నారు.

కిడ్స్ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం.

విశాలాంధ్ర- నందిగామ: ఈ రోజు కీట్స్ ఉమెన్ ఎంపోవార్మెంట్ సెంటర్ లో ప్రొడక్షన్ మొదలు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో కీట్స్ మేనేజింగ్ ట్రస్టీ శివ సుబ్రహ్మణ్యం, అంబరుపేట వాస్తవ్యులు నానయ్య, కీట్స్ లైఫ్ ట్రస్టీ ఉష పాల్గొన్నారు. గ్రామం లోని పదిమంది మహిళలకు ముందుగా ఫుడ్ టెక్నాలజీ స్ట్ మౌలిక ప్రొడక్షన్ మేనేజర్ వెంకట్ శిక్షణ ఇచ్చి ప్రొడక్షన్ ప్రారంభించారు. ముడి సరుకు కొనుగోలుకు సహాయం చేయటానికి ముందుకు వచ్చిన ఏకం యు ఎస్ ఏ వారికి కృతజ్ఞతలు తెలియ చేసారు. ఇంకా లేదు అక్కడ

రాష్ట్రస్థాయి బాలల సైన్సు కాంగ్రెస్‌కు జిల్లా విద్యార్థులు

నేటి నుంచి కేఎల్‌యూలో పోటీలు

విశాలాంధ్ర-విజయవాడ : అప్కాస్టు ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీలు గుంటూరు జిల్లాలో కేఎల్ యూనివర్సిటీ నందు ఈ నెల 29 30వ తారీఖుల్లో జరుగుతాయని ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక తెలిపారు. జిల్లా నుండి ఏడుగురు విద్యార్థులు తమ ప్రాజెక్టులతో రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటునట్లు ఆమె చెప్పారు. ఎన్టీఆర్ జిల్లాలో సుమారు 144 మంది విద్యార్థులు పోటీపడగా వారిలో ఏడుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. పోటీలో పాల్గొంటున్న విద్యార్థులతో ఆమె మంగళవారం సంభాషించి వివరాలు తెలుసుకున్నారు. జాతీయస్థాయికి ఎంపిక అయ్యే విధంగా విద్యార్థులను అనేకమంది ప్రొఫెసర్లతో గైడెన్స్ తీసుకుని తయారు చేయించటం ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ మైనం హుస్సేను, ప్రాజెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పోటీలో పాల్గొంటున్న విద్యార్థులు ఎస్‌కే. ఉస్మా 9వ తరగతి ఎమ్మెస్సార్ ఇంగ్లీష్ మీడిమం స్కూల్, బి.నందిని 10వ తరగతి జిల్లా పరిషత్ హైస్కూల్ రామవరప్పాడు, సత్య శ్రీవల్లి, 9వ తరగతి, సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ సత్యనారాయణపురం, పి.భువనేశ్వరి, 9వ తరగతి, పుచ్చలపల్లి సుందరయ్య మున్సిపల్ ఉన్నత పాఠశాల విజయవాడ, ధనుష్, 8వ తరగతి, శ్రీరామ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ సింగ్‌నగర్, ఎం.హేమలత, 8వ తరగతి, జిల్లా పరిషత్ హైస్కూల్ జగ్గయ్యపేట, పి.షణ్ముఖ ప్రియ, 9వ తరగతి, సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్.

రజకుల గర్జన సభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తాడేపల్లి : రజక వృత్తిదారులకు సామాజిక రక్షణ చట్టం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని, 50 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి రజక వృత్తిదారునికి వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని, లాండ్రీ వృత్తిదారులకు నెలకు 200 యూనిట్లు కరెంట్ ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాలని, రజక వృత్తిదారుల వృత్తి నిర్వహణ చెరువులు, కుంటలు, కమ్యూనిటీ హాల్ స్థలాలపై హక్కులను రజక వృత్తిదారులకి కల్పించాలని, ప్రభుత్వ రంగ సంస్థలలో వివిధ ధోబి కాంట్రాక్ట్ పనులను రజక వృత్తిదారులకు కేటాయించాలి తదితర సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 3,4 తేదీలలో తాడేపల్లిగూడెం అపరాల మార్కెట్ వద్ద జరిగే రజకుల గర్జన సభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లభాపురం వెంకటేశ్వరరావు మంగళవారం తాడేపల్లి కొత్తూరు జరిగిన సమావేశంలో కోరారు. జిల్లా సహాయ కార్యదర్శి బొజ్జ సుబ్బారావు, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు మోర్తోట సుబ్బారావు, కొత్తపల్లి వీరాంజనేయులు, తాళ్లూరి శివయ్య, సుబ్బలక్ష్మి, రాధిక, ధనలక్ష్మి, రమణ, నాగమణి, బుల్లెమ్మ పాల్గొన్నారు.

వైసీపీ సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ

విశాలాంధ్ర-తాడేపల్లి : ఇప్ప టంలో ఆంధ్రప్రదే శ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్ర మాన్ని 1వ సచివాలయంలో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. గ్రామ సచివా లయంలో పంచాయతీ సెక్రటరీ ఎంఎల్ ప్రసాద్ కార్యక్రమాన్ని ప్రారంభించగా వైసీపీ తాడేపల్లి రూరల్ అధ్యక్షులు మున్నంగి వివేకానందరెడ్డి జెండాను ఆవిష్కరించారు. అర్హులైన పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథ కాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివేకానందరెడ్డి మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ సీఎం జగన్ అమలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు లచ్చి తులసీదాస్, కత్తిక రాఘవరావు, మిరియాల రాంబాబు, అమరా నాగయ్య, నాగేశ్వరరావు, మోదుగుల బ్రహ్మ రెడ్డి, వీరంకి హరిబాబు, బొమ్మరెడ్డి రాజారాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మూడో వార్డులో వై ఏపీ నీడ్స్

విశాలాంధ్ర, తెనాలి : పట్టణం లోని 3వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళ వారం నిర్వహించారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి నేటి వరకు తమ పార్టీ ప్రజలందరికీ అన్ని రంగాల్లో సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ప్రతి నెలా 1వ తేదీన వాలంటీర్లు లబ్దిదారులకు ఫించన్లు అందిస్తున్నారని చెప్పారు. ప్రజలు ఎంతో నమ్మకంతో మా పార్టీని గెలిపించారని, వాళ్ళ నమ్మకం నిలబెట్టుకున్నామని అన్నారు. కులాలు, మతాలు, రాజకీయ పార్టీలకతీతంగా సేవలందించామని, ప్రజలు ఆలోచించి తమ పార్టీకి మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధకారమేష్, ఆవుల కోటయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ గౌరవ ఉద్యమాలకు ఆద్యులు పూలే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సమ సమాజం కోసం తన జీవితాంతం సామాజిక ఉద్యమాలను కొనసాగించి భారత దేశంలోని పేద వర్గాల వారి ఆత్మగౌరవ ఉద్యమాలకు ఆద్యులుగా నిలిచారని ఆంధ్రప్రదేశ్ ఐపీఎం ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజా రావు అన్నారు. జ్యోతిరావు పూలే 133ద వర్ధంతి సందర్భంగా గుంటూరు రీజనల్ ల్యాబొరేటరీలో జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు వినుకొండ రాజారావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్‌బీ ఇన్‌ఛార్జ్ మెడికల్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ శోభారాణి జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో లేబొరేటరీ డాక్టర్ సిరాజుద్దీన్ ఖాన్ సీనియర్ ఎనలిస్ట్ జే విజయ కుమారి, జూనియర్ ఎనలిస్ట్ కె జయప్రకాష్, కె జయలక్ష్మి, నాగేశ్వర్ రెడ్డి, భాస్కరరావు, శివకుమార్, కె.వాణి, కెవి కళ్యాణి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.